
# తొలిసాక్షి
DIGITAL
www.tolisakshi.com
తెలుగు దిన పత్రిక
ఎడిటర్: కున్‌రెడ్డి బాలకోటి రెడ్డి

## ఉప్పల్ స్టేడియానికి కొత్త కళ... రూ.10 కోట్లతో అభివృద్ధి చేసిన సన్ గ్రూప్

2 లో..


నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.tolisakshi.com | బుధవారం 25, మార్చి 2026 | సంపుటి :1 సంచిక : 164 | పేజీలు : 4 , వెల.2.00




## బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డికి సీతక్క కౌంటర్

గత పదేళ్లుగా వికలాంగులు, వితంతువుల పెన్షన్లు పెంచలేదు కానీ.. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలపై తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. మంగళవారం తెలం గాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ శాసన సభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు గుప్పించారు.

2



## డ్రగ్స్ కేసు: సిట్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి..

బీఆర్ఎస్ తాండూరు మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డికి చెందిన మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంపై శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కేంద్రంగా సిట్ విచారణ ముమ్మరంగా సాగుతోంది. నిందితుల వాంగ్మూలాలు ఈ కేసును మరో మలుపు తిప్పాయి.

2



## ఇరాన్ యుద్ధం.. రంగంలోకి సౌదీ అరేబియా, యూఏఈ..

ఇరాన్ విద్యుత్ కేంద్ర్రాలపై దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాయిదా వేయడంతో ప్రపంచ దేశాలకు కాస్త ఉపశమనం లభించింది. ఇలాం టి తరుణంలో ప్రముఖ 'వాల్‌స్ట్రీట్' జర్నల్ ప్రచురించిన ఓ కథనం సంచల నంగా మారింది. ఇరాన్‌తో అమెరికా సాగిస్తున్న యుద్ధంలో సౌదీ అ రేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పాల్గొనేం దుకు సిద్ధమవుతున్నట్టు 'వాల్‌స్ట్రీట్' జర్నల్ పేర్కొంది. తమ వైమానిక స్థావరాల నుంచి ఇరాన్‌పై దాడులు చేయడానికి ఇప్పటివరకు అమెరికాకు అనుమతి ఇవ్వని సౌదీ అరేబియా.. తాజాగా మనసు మార్చుకున్నట్టు ఆ కథనం పేర్కొంది.

వార్త 2లో

## ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్



- ఈవీ ఆటోలతోపాటు బస్సులు
- నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం
- తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ
- వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు ఈ నిర్ణయం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

వివరాలు 2లో..

హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అం దుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు.



## ఒకవైపు శాంతి చర్చలు.. మరోవైపు దాడులు.. ఇరాన్ నగరాలపై బాంబుల వర్షం..

ఇరాన్ విద్యుత్ కేంద్ర్రాలపై దాడులను ఐదు రోజులు వాయిదా వేస్తున్నట్టు అమె రికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించ గానే అంతర్జాతీయంగా కాస్త ఉపశ మనం నెలకొంది. పలు దేశాల స్టాక్ మార్కెట్లు లాభాలు ఆర్జించాయి. చమురు ధరలు తగ్గాయి. యుద్ధం విష యంలో ట్రంప్ కాస్త వెనక్కి తగ్గినా ఇరా న్‌పై దాడులు మాత్రం ఆగడం లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన తర్వాత కూడా ఇరాన్ నగరాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి.

వార్త 2లో

## వెళ్తున్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారు: జీవన్ రెడ్డి

తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళవా రం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం టి. జీవన్ రెడ్డి మాట్లా డుతూ.. రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు.



వార్త 2లో

## క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు: సుప్రీంకోర్టు సంచలన తీర్పు

మతం మారిన వారి ఎస్సీ హోదాకు సంబంధించి సుప్రీం కోర్టు తాజాగా కీలక తీర్పు వెలువరించింది. క్రిస్టియన్ మతంలోకి మారాక ఎస్సీ హోదా ఉండదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలు కాకుండా ఇతర మతాల్లోకి మారితే ఎస్సీ (రాజ) హోదా వర్తించదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది.



వార్త 2లో

## బిఆర్ఎస్ హయాంలో దివ్యాంగుల సంక్షేమానికి ఎంతో కృషి చేశాం: కెటిఆర్

హైదరాబాద్:

కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. దివ్యాంగులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. అసెంబ్లీ ముందు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ను దివ్యాంగులు కలిశారు. రేపు చేపట్టనున్న వికలాంగుల దీక్షకు రావాలని కెటిఆర్ ను కోరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ.. దివ్యాంగుల సైతం



రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్న పరిస్థితి వచ్చిందని, దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇస్తామని సిఎం రేవంత్ సర్కార్ మాట తప్పిందని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దివ్యాంగుల సంక్షేమం గంగలో కలిసిపోయిందని, నెల నెలా వచ్చే పెన్షన్ కూడా దివ్యాంగులకు సమయానికి అందడంలేదని మండిపడ్డారు. దివ్యాంగుల సంక్షేమానికి బిఆర్ఎస్ హయాంలో ఎంతో కృషి చేశామని తెలియజేశారు. శాసనసభలో దివ్యాంగుల సమస్యలపై ప్రస్తావిస్తామని, దివ్యాంగుల పక్షాన బిఆర్ఎస్ పోరాడుతుందని, ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను నెరవేర్చే వరకు పోరాడుతామని అన్నారు.

## హైదరాబాద్‌లో పలు పెట్రోల్ బంక్‌లలో నో స్టాక్ బోర్డులు

హైదరాబాద్:

తెలంగాణ వ్యాప్తంగా పెట్రోల్ బంక్‌ల ముందు ఆటోలు క్యూ కట్టాయి. పెట్రోల్, డీజిల్ కొరత దృష్ట్యా పెట్రోల్ బంక్‌లకు వాహనదారులు పోటెత్తారు. అత్తాపూర్, మల్లాపూర్, అంబర్ పేట్, నాగోల్, ఉప్పల్, బోడుప్పల్, ఘట్ కేసర్, జిహెచ్ఎంసి పరిధిలో చాలా ప్రాంతాల్లో పెట్రోల్ బంక్‌ల దగ్గర ఆటోలు భారీగా క్యూ కట్టాయి. పలు పెట్రోల్ బంక్‌లలో నో స్టాక్ బోర్డులు దర్శనమివ్వడంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు.



# ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్

### ఈవీ ఆటోలతోపాటు బస్సులు నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు ఈ నిర్ణయం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, (తొలిసాక్షి)



హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.

## బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డికి సీతక్క కౌంటర్

హైదరాబాద్, (తొలిసాక్షి)

గత పదేళ్లుగా వికలాంగులు, వితంతువుల పెన్షన్లు పెంచలేదు కానీ.. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలపై తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ శాసన సభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో మహేశ్వర్ రెడ్డికి సీతక్క కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కేంద్రం ఏ రకంగా మద్దతు ఇవ్వకున్నా ప్రజాసంక్షేమం కోసం తమ ప్రభుత్వం అధికంగా నిధులు వెచ్చిస్తుందన్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా.. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా? అంటూ వారిని సూటిగా ప్రశ్నించారు.వ్యవసాయంపై కేంద్రం నల్ల చట్టాలు తీసుకు వస్తే.. దీనిపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటం చేశారన్నారు. దాంతో కేంద్రం వెనక్కి తగ్గిందని సీతక్క గుర్తు చేశారు. దేశంలో బడా పారిశ్రామికవేత్తలకు చెందిన రూ.16 లక్షల కోట్లను రుణమాఫీ చేశారు కానీ రైతు రుణమాఫీ మాత్రం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త రేషన్ కార్డు ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. వడ్డీ లేని రుణాల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ బీజేపీ నేతల వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు.బ్యాంకింగ్ రుణాల కింద రూ.58 వేల కోట్ల మంజూరు చేశామని సీతక్క గుర్తు చేశారు. అలాగే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్, సన్న వడ్లతోపాటు రూ. నాలుగున్నర లక్షల కోట్లతో ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని తెలిపారు. మీ ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలకు పని లేదన్నారు. రైతులకు ప్రతి నెల పెన్షన్స్ ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చిందన్నారు. అదే విధంగా విదేశాల్లోని నల్లధనాన్ని తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని ప్రకటించారని చెప్పారు.రూ. 50కే లీటర్ పెట్రోల్ ఇస్తామన్నారని సీతక్క గుర్తు చేశారు. కానీ పెట్రోల్ ధరలు ఇష్టారాజ్యంగా పెంచారంటూ కేంద్రంపై నిప్పులు చెరిగారు. విభజన హామీలు నెరవేర్చకుండా వట్టిగా ప్రసంగిస్తే ఏం ఉపయోగం అంటూ బీజేపీ నేతలకు ఈ సందర్భంగా సీతక్క చురకలంటించారు. తెలంగాణ ప్రజలు చెల్లించే పన్నులు కావాలి కానీ.. ఆ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు మాత్రం పట్టవా అంటూ బీజేపీ నేతలను ఈ సందర్భంగా నిలదీశారు.గత ప్రభుత్వ తీరు వల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని సీతక్క స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆర్థిక చేయూతతో నాలుగు లక్షల 70 వేల మంది మహిళలు వ్యాపారాలు చేసుకుంటున్నారని వివరించారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేస్తామని సంకల్పంతో తాము పని చేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఎగతాళి చేయడం మీకే చెల్లిందంటూ బీజేపీ శాసన సభ పక్ష నేత మహేశ్వరరెడ్డి తీరును ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఎండగట్టారు.

## మొయినాబాద్ డ్రగ్స్ కేసు: సిట్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి..

హైదరాబాద్ , (తొలిసాక్షి)

బీఆర్ఎస్ తాండూరు మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డికి చెందిన మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంపై శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కేంద్రంగా సిట్ విచారణ ముమ్మరంగా సాగుతోంది. నిందితుల వాంగ్మూలాలు ఈ కేసును మరో మలుపు తిప్పాయి. ముగ్గురు నిందితులను విడివిడిగా విచారిస్తున్న సిట్ బృందం పలు సంచలన విషయాలను రాబట్టింది. ప్రధాన నిందితుడు రోహిత్ రెడ్డి గత ఏడాది కాలంగా క్రమం తప్పకుండా డ్రగ్స్ తీసుకుంటున్నట్లు సిట్ అధికారులు గుర్తించారు.

### తప్పుదోవ పట్టించిన కౌశిక్ రవి..

ఈ కేసులో డ్రగ్స్ సరఫరా చేసిన అభిషేక్ సింగ్ అత్యంత కీలకంగా మారాడు. రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు అతని డ్రైవర్ సిలివేరి శరత్, అవుటర్ రింగ్ రోడ్ వద్ద అభిషేక్ నుంచి డ్రగ్స్ సేకరించినట్లు సిట్ విచారణలో తేలింది. నిందితుల్లో ఒకరైన కౌశిక్ రవి, డ్రగ్స్ సిమ్లా నుంచి తెచ్చినట్లు పోలీసులకు చెప్పి దర్యాప్తును పక్కదారి పట్టించే ప్రయత్నం చేశాడు. అయితే, సిట్ తనదైన శైలిలో విచారించడంతో అసలు విషయం బయటపడింది.

### మిస్టరీగా మారిన పెడ్లర్ అభిషేక్ సింగ్ పరారీ

డ్రగ్స్ పార్టీ వ్యవహారం బయటకు రాగానే పెడ్లర్ అభిషేక్ సింగ్ అదృశ్యమయ్యాడు. ఈ నెల 16 నుంచి తన కుమారుడు కనిపించడం లేదని అభిషేక్ తండ్రి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం అభిషేక్ పరారీలో ఉన్నాడని, అతనిని పట్టుకుంటే ఈ డ్రగ్స్ నెట్‌వర్క్‌లో ఉన్న మరికొంతమంది ప్రముఖుల పేర్లు బయటపడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.

### సిట్ తదుపరి చర్యలు

నిందితులను ఘటనా స్థలానికి తీసుకెళ్లి సీన్ రీ-కన్స్ట్రక్షన్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. నిందితుల మొబైల్ ఫోన్లలోని కాల్ డేటా, వాట్సాప్ చాట్‌లను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. రోహిత్ రెడ్డి రక్త నమూనాలను సేకరించి, డ్రగ్స్ తీసుకున్న సమయాన్ని, రకాన్ని శాస్త్రీయంగా నిర్ధారించనున్నారు. ఈ కేసులో సెలబ్రిటీలు లేదా రాజకీయ ప్రముఖుల ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా సిట్ ఆరా తీస్తోంది. అభిషేక్ సింగ్ దొరికితే ఈ కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉంది.

## వెళ్తున్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారు: జీవన్ రెడ్డి

జగిత్యాల, (తొలిసాక్షి)

తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళవా రం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం టి. జీవన్ రెడ్డి మాట్లా డుతూ.. రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, సీఎల్పీ లీడర్ కాబట్టి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారన్నారు. కానీ తాను శాసన మండలిలో నేతను అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు.మరి తనకెం దుకు అన్యాయం చేశారంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల్లో మనకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శం కాదు కదా? అంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన చరకలంటించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏమిటి? మనం చేస్తున్నదేమిటంటూ రాష్ట్రంలోని పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా నిలదీశారు.పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వంటి నేతలు ఇచ్చిన హామీ అమలు కాకపోతే పార్టీ ఎందుకంటూ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా కొంత అసహనం వ్యక్తం చేశారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని చెప్పారు. తాను పార్టీ వీడి వెళ్తున్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారంటూ కాంగ్రెస్ ప్రతినిధుల రాకపై జీవన్ రెడ్డి స్పందించారు.

## క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు: సుప్రీంకోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ: (తొలిసాక్షి)

మతం మారిన వారి ఎస్సీ హోదాకు సంబంధించి సుప్రీం కోర్టు తాజాగా కీలక తీర్పు వెలువరించింది. క్రిస్టియన్ మతంలోకి మారాక ఎస్సీ హోదా ఉండదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలు కాకుండా ఇతర మతాల్లోకి మారితే ఎస్సీ (రాజ) హోదా వర్తించదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారి యాలతో కూడిన ధర్మసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది.గుంటూరు జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్‌గా పనిచేస్తున్న వ్యక్తిపై దాడికి సంబంధించి ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులో సుప్రీం కోర్టు ఈ తీర్పు వెలువరించింది. ఫిర్యాదుదారుడు దశాబ్ద కాలంగా పాస్టర్‌గా ఉంటున్నారని, ఘటన జరిగిన సమయంలోనూ ప్రార్థనలు చేస్తున్నారని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతంలో కుల వ్యవస్థకు తావులేదని, కాబట్టి అట్రాసిటీ చట్టం కింద ఫిర్యాదు చేసే హక్కు ఉండదని పేర్కొంది.ఫిర్యాదుదారుడికి తహశీల్దార్ ఇచ్చిన కుల ధ్రువీకరణ పత్రం ఉన్నప్పటికీ, మత మార్పిడి తర్వాత ఆ రక్షణ పొందేందుకు అర్హత ఉండదని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. క్రైస్తవ మతంలోకి మారి, ఆ ఆచారాలను పాటిస్తున్న వ్యక్తి షెడ్యూల్డ్ కుల సభ్యుడిగా కొనసాగలేరని స్పష్టం చేసింది. రాజ్యాంగం (షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్, 1950 ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందని సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది. క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తికి ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీ నిరోధక) చట్టం కింద రక్షణ లభించదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## ఇరాన్ యుద్ధం.. రంగంలోకి సౌదీ అరేబియా, యూఏఈ..

(తొలిసాక్షి)

ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాయిదా వేయడంతో ప్రపంచ దేశాలకు కాస్త ఉపశమనం లభించింది. ఇలాం టి తరుణంలో ప్రముఖ 'వాల్‌స్ట్రీట్' జర్నల్ ప్రచురించిన ఓ కథనం సంచల నంగా మారింది. ఇరాన్‌తో అమెరికా సాగిస్తున్న యుద్ధంలో సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పాల్గొనేందుకు సిద్ధమవుతున్నట్టు 'వాల్‌స్ట్రీట్' జర్నల్ పేర్కొంది. తమ వైమానిక స్థావరాల నుంచి ఇరాన్‌పై దాడులు చేయడానికి ఇప్పటివరకు అమెరికాకు అనుమతి ఇవ్వని సౌదీ అరేబియా.. తాజాగా మనసు మార్చుకున్నట్టు ఆ కథనం పేర్కొంది. తమ వైమానిక స్థావరాల నుంచి ఇరాన్‌పై దాడులు చేసేందుకు అగ్రరాజ్యానికి సౌదీ అరేబియా అనుమతినిచ్చిందట. మరోవైపు, తమ దేశంలోని ఇరాన్‌కు చెందిన ఓ హాస్పిటల్‌ను, క్లబ్‌ను యూఏఈ మూసేసింది. ఈ పరిణామాలు చూస్తుంటే అమెరికాకు సౌదీ అరేబియా, యూఏఈ ప్రత్యక్షంగా సహకరించేందుకు ముం దుకు వస్తున్నట్టు అర్థమవుతోందని 'వాల్‌స్ట్రీట్' పేర్కొంది. పశ్చిమాసియాలో సుదీర్ఘంగా జరుగుతున్న యుద్ధం వల్ల తమ ఆర్థిక వ్యవస్థలు భారీగా నష్టపోతు న్నాయని గల్ఫ్ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. చమురు సరఫరాలో కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ నియంత్రించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికాకు మద్దతు ఇచ్చి హార్ముజ్ జలసంధిపై ఆటంకాలు త్వరగా తొలిగిపోయేలా చేయాలని భావిస్తున్నాయట. అయితే ఈ వార్తలపై అమెరికా నుంచి ఇప్పటివరకు స్పందన లేదు.

## ఒకవైపు శాంతి చర్చలు.. మరోవైపు దాడులు..

### ఇరాన్ నగరాలపై బాంబుల వర్షం..

ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులను ఐదు రోజులు వాయిదా వేస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగానే అంతర్జాతీయంగా కాస్త ఉపశమనం నెలకొంది. పలు దేశాల స్టాక్ మార్కెట్లు లాభాలు ఆర్జించాయి. చమురు ధరలు తగ్గాయి. యుద్ధం విషయంలో ట్రంప్ కాస్త వెనక్కి తగ్గినా ఇరాన్‌పై దాడులు మాత్రం ఆగడం లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన తర్వాత కూడా ఇరాన్ నగరాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. మంగళవారం రాత్రి ఇరాన్‌లోని పలు నగరాలపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు కొనసాగాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో మంగళవారం రాత్రి భారీ పేలుళ్లు సంభవించాయి. తబ్రిజ్, ఇస్ఫహాన్, కరాజ్ నగరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. ఇస్ఫహాన్‌లోని గ్యాస్ వ్యవస్థ, ఖొర్రమ్‌షహర్‌లోని పవర్ ప్లాంట్‌లను క్షిపణులు, డ్రోన్లు తాకాయి. ఈ దాడులను ఇజ్రాయెల్ చేసి ఉంటుందని ఇరాన్ భావిస్తోంది. ఈ దాడులపై అమెరికా, ఇజ్రాయెల్ ఇప్పటివరకు స్పష్టతనివ్వలేదు.మరోవైపు ఇజ్రాయెల్‌పై 78వ విడత దాడులను ప్రారంభించినట్టు ఐఆర్‌జీసీ తాజాగా ప్రకటించింది . ఇజ్రాయెలోని టెల్ అవివ్, డిమోనా, ఇలాట్‌తో పాటు పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నట్టు తెలిపింది. ఈ దాడుల్లో ఇజ్రాయెల్‌కు చెందిన పలు ప్రాంతాలు ధ్వంసమైనట్టు పేర్కొంది. మంగళవారం ఉదయం నుంచి పలు ఇజ్రాయెల్ నగరాల్లో సైరన్ల మోత మోగుతోంది.

## ఉప్పల్ స్టేడియానికి కొత్త కళ... రూ.10 కోట్లతో అభివృద్ధి చేసిన సన్ గ్రూప్

హైదరాబాద్, (తొలిసాక్షి)

హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సరికొత్త హంగులను సంతరించుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ యాజమాన్య సంస్థ అయిన సన్ గ్రూప్, స్టేడియం ఆధునికీకరణ పనులను భారీ ఎత్తున చేపట్టింది. ఈ పనుల కోసం రూ.10 కోట్లకు పైగా వ్యయం చేసినట్టు సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ తెలిపింది.ఈ ఆధునికీకరణలో భాగంగా స్టేడియంలోని ప్రేక్షకులు, సిబ్బందికి మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించారు. స్టేడియం వ్యాప్తంగా ఉన్న 46 టాయిలెట్లను, ఒక లాంజ్‌తో సహా 42 బాక్సులను పూర్తిగా పునరుద్ధరించారు. దీంతో పాటు, కొత్తగా రెండు ఎలివేటర్లను (లిఫ్టులు), 43 ఎయిర్ కండిషనర్లను (ఏసీలు) ఏర్పాటు చేశారు. ఈ మార్పులతో స్టేడియం సదుపాయాలు కొత్తరూపు సంతరించుకున్నాయి. స్టేడియంలో చేపట్టిన ఈ అభివృద్ధి పనుల వివరాలను సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా వెల్లడించింది. రాబోయే క్రికెట్ మ్యాచ్‌లకు హాజరయ్యే అభిమానులకు ఈ కొత్త సౌకర్యాలు మెరుగైన అనుభూతిని అందించనున్నాయి.

## కేటీఆర్, రాజగోపాల్ రెడ్డి, పాయల్ శంకర్..

### ఒకే టేబుల్‌పై భోజనం, రెండు గంటలకు పైగా సమాలోచనలు

తెలంగాణ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు కలిసి భోజనం చేశారు. ఆ తర్వాత ముగ్గురు సరదాగా మాట్లాడుకున్నారు. మంగళవారం అసెంబ్లీలోని మెంబర్స్ లాంజ్‌లో ఈ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, బీజేపీ శాసనసభ్యుడు పాయల్ శంకర్ ఒకే టేబుల్‌పై భోజనం చేశారు. ఆ తర్వాత అక్కడే చాలాసేపు వారు మాట్లాడుకున్నారు. రెండు గంటలకు పైగా వారి మధ్య సంభాషణలు జరగడం గమనార్హం. మూడు పార్టీలకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు కలిసి సుదీర్ఘంగా మాట్లాడుకోవడం ఆసక్తిగా మారింది.

## అమరావతిలో అగ్నిప్రమాదాల వెనుక కుట్ర?

### రాయపూడి ఘటనపై సీఎం చంద్రబాబు హైలెవల్ రివ్యూ!

పనులు వేగవంతం అవుతున్న తరుణంలో, వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు ప్రభుత్వానికి సవాల్‌గా మారాయి. నిన్న రాత్రి రాయపూడిలోని హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ ప్రాంతంలో మేఘా సంస్థకు చెందిన భారీ ప్లాస్టిక్ పైపులు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనపై ఈరోజు సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... ఇది కేవలం ప్రమాదమా లేక ఎవరైనా కావాలని చేస్తున్న కుట్రనా అనే కోణంలో సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు.

సీఎం చంద్రబాబు వ్యక్తం చేసిన ప్రధాన సందేహాలు:

రాజధాని ప్రాంతంలో గత కొద్ది రోజులుగా మూడు సార్లు ఇలాంటి ప్రమాదాలు జరగడం యాదృచ్ఛికం కాదని సీఎం అభిప్రాయపడ్డారు. వివిధ కాంట్రాక్టు సంస్థలకు చెందిన కోట్లాది రూపాయల విలువైన నిర్మాణ సామగ్రి కాలిపోవడం వెనుక ఏదైనా లోతైన కుట్ర ఉందేమో తేల్చాలని చెప్పారు. వెలగపూడి సీడ్ యాక్సిస్ రోడ్ వద్ద కూడా గతంలో ఇలాగే పైపులు అగ్నికి ఆహుతయ్యాయని, ఇప్పటి వరకు ఇలాంటి ఘటనలు మూడు జరిగాయని, ఇది ఉద్దేశపూర్వక చర్యగా కనిపిస్తోందని అధికారులు ప్రాథమిక సమాచారం అందించారు.ఈ రోజు సాయంత్రం సీఆర్డీఏ అధికారులు, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాజధాని ప్రాంతంలో సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేసేలా ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

రాయపూడిలో అసలేం జరిగింది?

అఖిల భారత సర్వీస్ అధికారుల ([illegible]) కోసం నిర్మిస్తున్న నివాస సముదాయాల సమీపంలో నిల్వ ఉంచిన భారీ పైపులు ఒక్కసారిగా తగులబడ్డాయి. ఆకాశాన్ని అంటేలా ఎగిసిపడిన మంటలను చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఫైర్ ఇంజన్లు రంగంలోకి దిగి మంటలను అదుపు చేసినప్పటికీ, అప్పటికే భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి

## - ట్రాఫిక్ సిఐ మహా లక్ష్మయ్య



**నల్లగొండ, మార్చి 24(తొలిసాక్షి):**

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ సిఐ మహా లక్ష్మయ్య వాహనదారులకు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల వద్ద హెల్మెట్-- నో డ్రైవింగ్ పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెంట్ లేని ప్రయాణం చాలా ప్రమాదకరమని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని లేకుంటే చట్టబరమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, ప్రమాద సమయంలో తలకు గాయాలు కాకుండా రక్షణ కల్పించేది హెల్మెట్ మాత్రమే అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, తమ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో రద్దీ ప్రాంతాలలో వాహనదారులను తనిఖీ చేసి, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరాహార దీక్ష జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరణ

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశానుసార జిల్లా ఇన్చార్జి కూరెళ్ళ రమేష్ ఆధ్వర్యంలో ఈ నెల 30 తారీఖున హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్దజరుగు నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని కరపత్రికలు ఆవిష్కరించడం జరిగింది. ఈకార్యక్రమంను ఉద్దేశించి కూరెళ్ళ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలమేనిఫెస్టో ప్రకారం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అంబేద్కర్ అభయస్థ పేరు మీద 12 లక్షల రూపాయలు ఇస్తానన్న మాట నిలబెట్టుకోవాలని అలాగే ఎస్సీ కార్పొరేషన్ 15,000 కోట్లు కేటాయించాలని బ్యాంకు లింకేజ్ లేకుండా నిరుద్యోగ యువతకు లోన్లుఇవ్వాలని మాదిగల అసైన్మెంట్ భూములకు పక్కపట్టా పాసుబుక్కులు మారుస్తానని చెప్పిన మాట ప్రకారం పట్టాగమార్చాలని ఈనెల 30న హైదరాబాద్ లోనీ ఇంద్ర పార్క్ వద్ద జరుగు ధర్నాకు వేలాదిగా తరలివచ్చి ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వస్తుపుల ఎల్లయ్య ,మండల అధికార ప్రతినిధి బొట్ల అనిల్, జిల్లా సహాయ కార్యదర్శి కొంగరి రామచంద్ర, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి వెంకట్, యువసేన మండల అధ్యక్షుడు ఉప్పల్ నర్సయ్య, మండల కార్యదర్శి గాదె ఎల్లేష్, మేకల నరసయ్య, గజ్జెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా పుస్తక మహోత్సవం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో పుస్తక మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా గ్రంథాలయంలో ఉన్న అన్ని పుస్తకాలను క్యాటలాగ్ చేసి అందుబాటులో ఆర్డర్ లో ఉంచడం జరిగిందన్నారు. క్యాటలాగ్ చేసిన అన్ని రకాల పుస్తకాలను ప్రతి పాఠకునికి అందేవిధంగా, కాంపిటీషన్ పరంగా గాని, ఇతర అవసరాలకు గానీ, అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రతి ఒక్క పుస్తకాన్ని పాఠకులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ లైబ్రేరియన్ జంపయ్య, సిబ్బంది రుకోధర్, కావ్య , శ్రీను మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# పెద్ద మునిగల్'ను ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గంగా పునరుద్ధరించాలి

## ఆర్‌టీఐ సర్వీస్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు కేతావత్ బాబురామ్ నాయక్ డిమాండ్

చారిత్రక నేపథ్యం ఉన్న పెద్ద మునిగల్ ప్రాంతాన్ని తిరిగి ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గంగా ప్రకటించాలని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ ఫౌండర్ అండ్ నేషనల్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1950-60 దశకాల్లో స్వతంత్ర నియోజకవర్గంగా ఉన్న పెద్ద మునిగల్, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం గిరిజనులు చేసిన త్యాగాల వల్ల ఉనికి కోల్పోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం దేవరకొండ, సాగర్ నియోజకవర్గాల్లో విస్తరించి ఉన్న చందంపేట, నేరడుగొమ్ము, డిండి, పెద్ద మునిగల్ మండలాలను కలిపి నూతన నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.ఈ ప్రాంతాల్లో 65 శాతానికి పైగా గిరిజన జనాభా ఉన్నందున దీనిని తప్పనిసరిగా ఎస్టి రిజర్వ్ సీటుగా ప్రకటించాలి.భౌగోళికంగా విస్తీర్ణం ఎక్కువగా ఉండటం వల్ల ప్రజలు పాలన కోసం 80 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని, కొత్త నియోజకవర్గంతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.రాబోయే డీలిమిటేషన్ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం ఈ చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.తమ రాజకీయ ఉనికిని కాపాడుకునే వరకు ఆర్‌టీఐ సర్వీస్ సొసైటీ తరపున పోరాటం కొనసాగిస్తామని బాబురామ్ నాయక్ స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం





**నల్లగొండ, మార్చి 24(తొలిసాక్షి):**

తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయడం హర్షణీయమని బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ నాంపల్లి నరసింహ అన్నారు. అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లు క్యాబినెట్ లో ఆమోదం పొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం కోర్టు వద్ద సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్ ఫ్లెక్సీ లకు పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా న్యాయవాదులు ఈ చట్టం అమలు కోసం ఆడుతున్నామని అన్నారు. ఎట్టకేలకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించి ఈ చట్టం అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ప్రజల పక్షాన న్యాయం కోసం పనిచేసే న్యాయవాదులకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుంద ని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ ఎండి అఫ్రోజ్ ఖాన్, న్యాయవాదులు నేతి రఘుపతి, నాంపల్లి భాగ్య, సత్తయ్య, నాగిరెడ్డి, ప్రసన్న, లెనిన్ బాబు, శంకరయ్య, సీనియర్ అడ్వకేట్ నజీర్, దుర్గాప్రసాద్, ఆవుల ప్రేమ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వల్ల ఆరోగ్యానికి మేలు

## - అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి



**నల్లగొండ, మార్చి 24(తొలిసాక్షి):**

ప్రకృతి సంబంధిత వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి అన్నారు. ఇన్నో యాత్ర కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాకు విచ్చేసిన విద్యార్థులు, స్టార్టప్ ర్లతో మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్నో యాత్ర ద్వారా నూతన ఆలోచనలు ప్రోత్సహించేందుకు వివిధ జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం, స్టార్టప్ అవకాశాలు, స్వయం ఉపాధిపై మార్గం నిర్దేశం అతుందని తెలిపారు. నల్గొండ జిల్లా జిల్లాలో నాటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించిన తర్వాత నీటిపారుదల శాతం పెరిగి వ్యవసాయం ఎక్కువగా ఆధారపడి జీవించారని తదుపరి హరితహారం ద్వారా వరి ఆధునిక వంగడాలు జిల్లాలో ఎక్కువ ఉపయోగించడం జరుగుతుందని ప్రస్తుతం ఆసియా ఖండంలోనే నల్గొండ జిల్లా నుంచి అత్యధిక బియ్యం సరఫరా చేయబడటం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయంలో వాడుతున్న రసాయనాల వల్ల భూసారం దెబ్బ తినటంతో పాటు ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలుగుతుందని వ్యవసాయం నుండి రసాయనలను తొలగించి జీవ రసాయనాలను ఉపయోగించి రైతులకు ప్రకృతి తో మమైకమయ్యే చిరు, తృణ, వాణిజ్య పంటలు లాంటి ఆధునిక వ్యవసాయం చేసేలా యువత సృజనాత్మక ఆలోచనలను అందించాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, హార్టికల్చర్ అధికారి అనంతరెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ డీ ఈ సంపత్ కుమార్, డిఆర్డిఏ ఏపీడి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తమ శాఖలకు సంబంధించి రైతులకు, మహిళా సంఘాలకు, ప్రజలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు చేకూర్చే వాటిపై యువత శ్రద్ధ పెట్టి నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈడిఎం దుర్గారావు, ఇనోయాత్ర నిర్వాహకులు యాని, ఇనోయాత్ర విద్యార్థులు స్టార్టపర్లు, పాల్గొన్నారు.


# తిప్పర్తి పోలీస్ స్టేషను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

## - ప్రజలతో మమేకమై నేర నియంత్రణకు కృషి చేయాలి

## - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్


**తిప్పర్తి, మార్చి 24(తొలిసాక్షి):**

గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజూ తమ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మంగళవారం నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని తిప్పర్తి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రెండు రోజులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, స్టేషన్ పరిధిలోని పరిస్థితులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్ విభాగం, లాక్ అప్,ఎస్.హెచ్.ఓ గది తదితర విభాగాలను జిల్లా ఎస్పీ పరిశీలించి, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి, కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్రంగా విచారణ చేసి,చట్ట ప్రకారం నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులపై ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణ స్పందన చూపాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బ్లూ కోల్ట్,పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతిరోజూ తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించి, మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్ మరియు డయల్ 100 సేవల వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే, అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి,శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్.ఐ శంకర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



తొలిసాక్షి DIGITAL
www.tolisakshi.com
తెలుగు దిన పత్రిక
ఎడిటర్: కున్‌రెడ్డి బాలకోటి రెడ్డి






# 'ధురంధర్' దర్శకుడు తెలుగు హీరోతో సినిమా ప్లాన్ చేస్తున్నాడా..

## బడ్జెట్ వెయ్యి కోట్లు..!

ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో డైరెక్టర్‌గా తనదైన ముద్ర వేసుకున్న ఆదిత్య ధర్ పేరు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. భారీ యాక్షన్ విజువల్స్, పవర్‌ఫుల్ కథనంతో ప్రేక్షకులను మెప్పించిన ఆయన, 'ధురంధర్' సినిమాతో బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేశారు. ఆ సినిమా తర్వాత వచ్చిన 'ధురంధర్ 2' కూడా అదే జోష్‌ను కొనసాగిస్తూ రికార్డుల సునామీ సృష్టిస్తోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఈ సినిమా విడుదలైన కేవలం మూడు రోజుల్లోనే రూ.500 కోట్ల వసూళ్లు సాధించగా, ఫుల్ రన్‌లో రూ.2000 కోట్ల మార్క్‌ను దాటే అవకాశముందని సమాచారం. ఈ భారీ విజయంతో ఆదిత్య ధర్ రేంజ్ ఒక్కసారిగా నెక్స్ట్ లెవల్‌కు చేరుకుంది



# శ్రీలీలకు వరుస ఫ్లాపులు..



టాలీవుడ్‌లో సెన్సేషనల్ డెబ్యూతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన శ్రీలీల, చాలా తక్కువ కాలంలోనే స్టార్ హీరోల సరసన వరుస అవకాశాలు దక్కించుకుని బిజీ హీరోయిన్‌గా మారింది. తన డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో యూత్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ, ప్రస్తుతం కెరీర్‌లో కాస్త కఠిన దశను ఎదుర్కొంటున్నట్లు కనిపిస్తోంది.'భగవంత్ కేసరి' వంటి కొన్ని సినిమాలు మినహా, ఆమె నటించిన చాలా చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. ఈ నేపథ్యంలో, తాజాగా విడుదలైన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాపై ఆమె భారీ ఆశలు పెట్టుకుంది. ఇందులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించడం కూడా సినిమాకు హైప్‌ను తీసుకువచ్చింది.అయితే, సినిమా విడుదల తర్వాత పరిస్థితి ఆశించిన విధంగా లేకపోవడం గమనార్హం. విమర్శకుల నుంచి నెగిటివ్ టాక్ రావడంతో పాటు, బాక్సాఫీస్ వద్ద కూడా సినిమా ప్రదర్శన సంతృప్తికరంగా లేకపోవడం చిత్రబృందానికి నిరాశ కలిగిస్తోంది. ముఖ్యంగా, ఈ సినిమాలో శ్రీలీల పాత్రకు పెద్దగా ప్రాధాన్యత లేకపోవడం ప్రేక్షకులను నిరుత్సాహానికి గురిచేసింది. పవన్ కళ్యాణ్‌తో జోడీ విషయంలో సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరుగుతోంది. క్యారెక్టర్ డిజైన్ సరైన స్థాయిలో లేకపోవడం, పెర్ఫార్మెన్స్‌కు పెద్దగా స్కోప్ లేకపోవడం వంటి అంశాలు విమర్శలకు దారి తీస్తున్నాయి.

# 'గోట్' వాయిదా ..'బ్యాండ్ మేళం' సహా పలు చిత్రాలు సందడికి సిద్ధం

ఉగాది కానుకగా విడుదలైన ఉస్తాద్ భగత్ సింగ్, ధురంధర్ 2 చిత్రాలు బాక్సాఫీస్ వద్ద విభిన్న ఫలితాలను అందుకున్నాయి. ఒకటి భారీ విజయాన్ని సాధిస్తే, మరొకటి ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని మరికొన్ని సినిమాలు థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతున్నాయి. అయితే ఈ రేసులో ఉండాల్సిన 'గోట్' సినిమా వాయిదా పడటం చర్చనీయాంశం అయింది. సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా నటించిన గోట్ చిత్రాన్ని దర్శకుడు వేదవ్యాస్ తెరకెక్కించగా, ఎమ్ చంద్రశేఖర్ నిర్మించారు. చాలా కాలంగా షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా, డైరెక్టర్ నరేష్ కుప్పిలి మరియు నిర్మాతల మధ్య ఏర్పడిన విభేదాల కారణంగా ఆలస్యమైంది



# రిలీజ్ డేట్‌కు షరతులు వర్తిస్తాయి!

'ఈ సినిమా కాన్సెప్ట్‌తో పాటు టీజర్ నాకు బాగా నచ్చింది. ఆద్యంతం హాస్యప్రధానంగా సాగే కథ ఇది. ప్రపంచవ్యాప్తంగా మా ఎస్వీసి సంస్థ ద్వారా విడుదల చేయబోతున్నాం' అన్నారు అగ్ర నిర్మాత దిల్ రాజు. తరుణ్‌భాస్కర్ హీరోగా నటిస్తున్న 'గాయపడ్డ సింహం' చిత్రం మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. కశ్యప్ శ్రీనివాస్ దర్శకుడు. సోమవారం రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. ఈ చిత్రాన్ని దిల్‌రాజు థియేట్రికల్ రిలీజ్ చేయనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దిల్‌రాజు మాట్లాడుతూ పైవిధంగా స్పందించారు. రిలీజ్ డేట్ విషయంలో షరతులు వర్తిస్తాయని, ఏప్రిల్ 30న 'పెద్ది' సినిమా విడుదల ఉన్నందున 'గాయపడ్డ సింహం' రిలీజ్ డేట్‌ను మార్చుకునే వీలుందని, అవసరం అనుకుంటే ఓ వారం రోజులు వెనక్కి జరుపుకునే అవకాశం ఉందని దిల్ రాజు తెలిపారు. దిల్‌రాజు ఈ చిత్రాన్ని విడుదల చేస్తుండటం తమకు ఎంతో ధైర్యాన్నిచ్చిందని, ఈ సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లుంటాయని, వాటిని వరుసగా రివీల్ చేస్తామని చిత్ర సమర్పకుడు పవన్ సాదినేని అన్నారు. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: స్వీకర్ అగస్తీ, నిర్మాతలు: కల్యాణ చక్రవర్తి, ఉమేష్ బన్సాల్, రచన-దర్శకత్వం: కశ్యప్ శ్రీనివాస్.



# జూన్‌లో మల్టీస్టారర్ షురూ

ఈ ఏడాది 'మనశంకర వరప్రసాద్‌గారు' చిత్రంతో భారీ విజయాన్ని దక్కించుకున్నారు దర్శకుడు అనిల్ రావిపూడి. ఈ విజయోత్సాహంలో ఆయన తదుపరి చిత్రానికి సిద్ధమవుతున్నారు. వెంకటేష్, కల్యాణ్‌రామ్ కలిసి నటించనున్న ఈ మల్టీస్టారర్ జూన్ నెలోలో సెట్స్ మీదకు వెళ్లనున్నట్లు సమాచారం. షైన్‌స్క్రీన్స్, సురేష్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నాయి.దర్శకుడు అనిల్ రావిపూడి తనదైన హాస్యం, యాక్షన్ అంశాల కలబోతగా ఈ సినిమా స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారట. ఇందులో ఓ కథానాయికగా కీర్తి సురేష్‌ను ఖరారు చేశారని, మరో నాయిక కోసం చిత్రబృందం అన్వేషణలో ఉందని సమాచారం. ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో 'ఆదర్శ కుటుంబం' చిత్రంలో నటిస్తున్నారు వెంకటేష్. చిత్రీకరణ జరుగుతున్నది. ఇది పూర్తయిన వెంటనే అనిల్ రావిపూడి మల్టీస్టారర్‌లో వెంకటేష్ జాయిన్ కానున్నారు. ఈ సినిమాను కూడా వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో దించేందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం



